A-000467

సంపుటము-I
నెం. 1

11 ఫిబ్రవరి, 1997,
మంగళవారము,
(శక సం. 1918
మాఘం - 22)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమం | 1 |
| 2. | సంతాప ప్రతిపాదన :<br>ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు<br>శ్రీ ఎన్. శ్రీరాములుగారి మృతిపట్ల సంతాపము | 1 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

J. 20

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | శ్రీ క్రరా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎన్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.ఎచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ సమావేశం ... వ రోజు)

మంగళవారము, 11 ఫిబ్రవరి, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, ఈ లక్ష్మారెడ్డి ఏమి...

శ్రీ పి. జనార్దన్ రెడ్డి(ఖైరతాబాద్):- అధ్యక్షా, నేను యిలా సభ్యులు వస్తే, నన్నెందు చేస్తారా?

(కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులు, కొందరు సి.పి.ఐ., సి.పి.ఎం. సభ్యులు లేచి నిలబడ్డారు)

Mr. Speaker:- Please take your seats. I will discuss with you after the House is adjourned.

## సంతాప ప్రతిపాదన

## "ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఎన్. శ్రీరాములుగారి మృతిపట్ల సంతాపము"

Mr. Speaker:- The Leader of the House will move the Condolence Motion on the demise of Sri N. Sreeramulu.

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- I beg to move:-

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri N. Sreeramulu, Member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of bereaved family."

Mr. Speaker:- Motion moved.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, late Sri N. Sreeramulu was elected as a Member of this House twice-firstly in 1985 and secondly in 1994.

He was the President of the then Land Mortgage Bank in the year 1981. He had also worked as Munsif. He was a Gentleman. He worked for the overall development of his Constituency. Unfortunately, he had an Heart Atttack on 16-12-1996 and passed away at the age of 65 years. We pray that his soul may rest in peace. On behalf of this House and also on behalf of my Party, I convey my condolence to the bereaved family.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, శ్రీ ఎస్. శ్రీరాములుగారు 1933లో దర్శి పట్టణంలో జన్మించారు. ఎస్.ఎస్.ఎల్.సి. వరకు విద్యాభ్యాసం చేశారు. తరువాత చిన్న వయస్సునుంచే మున్సిఫ్‌గా పని చేశారు. చిన్న వయస్సునుంచే ప్రజలకు సేవచేయడంకోసం ఎన్నో రకాలుగా కార్యక్రమాలు చేపట్టారు. 1985లో టి.డి.పి. తరపున దర్శి నియోజకవర్గంనుంచి ఎం.ఎల్.ఏ.గా ఎన్నికయ్యారు. 1989లో ఆయనకు టి.డి.పి. నుండి టికెట్టు దొరకకపోయినప్పటికీ, ఆ పార్టీ తరపున పనిచేయడం మానలేదు. తిరిగి 1994లో సుమారు 16 వేల ఓట్ల మెజారిటీతో దర్శి నియోజకవర్గంనుంచి గెలుపొందారు. వారు అనేక అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో చేపట్టారు.

ముఖ్యంగా వీరు గత డిసెంబరు నెల అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడు సమావేశాలలో పాల్గొనాలన్న అభిలాషతో హైదరాబాదు వచ్చినప్పటికీ, అనారోగ్య కారణాలవల్ల నిమ్స్ హాస్పటల్ లో అడ్మిట్ అవడం జరిగింది. తరువాత రెండవరోజు మెడిసిటీ హాస్పటల్‌లోకి మార్చబడ్డారు. వారి ఆరోగ్యం పూర్తిగా చెడిపోవడంతో డిసెంబరు 16వ తేదీన మరణించడం జరిగింది. మా పార్టీతో వారికి ఎక్కువ సంబంధం లేకపోయినప్పటికీ, ఆయన సహృదయులు, వారందరితోనూ కలిసిమెలిసి వుండేవారు. ఆయన మృతిపట్ల మా పార్టీతరపున వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుని కోరుకుంటున్నాము. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- గౌరవ శాసన సభ్యులుగా వుండి, 16.12.1996లో మరణించిన ఎస్. శ్రీరాములుగారి మృతిపట్ల మా కమ్యూనిస్టు పార్టీ తరపున తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. వారితో నాకు పరిమితమైన పరిచయం వున్నప్పటికీ, కొన్ని సందర్భాలలో ప్రకాశం జిల్లాలో మేము కలుసుకోవడం జరిగింది. ఆయన నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన వ్యక్తి. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తి. మున్సిఫ్‌గా పనిచేస్తూ రాజకీయ ప్రవేశం చేశారాయన. ఈ శాసనసభకు రెండుసార్లు సభ్యులుగా ఎన్నికయ్యారు. తమ నియోజకవర్గ

అభివృద్ధిపట్ల పాటుపడ్డారు. పేద, బడుగువర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి ఆయన. వారి మృతిపట్ల నా సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, శ్రీ ఎన్. శ్రీరాములుగారు 1985లో యిక్కడికి వచ్చారు. వారితో అప్పటినుంచీ నాకు పరిచయం వుంది. ప్రాకాశం జిల్లాలోవున్న సంబంధంతోబాటు వారితో నేను ఎక్కువ కలిసి మాట్లాడటం, విషయాలను చర్చించుకోవడం జరిగింది. వారెంతో సౌమ్యులు. వారు గ్రామ మున్సిఫ్‌గా పనిచేశారు. ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగివుండేవారు. ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించేవారు. అనుకోకుండా వారు హృద్రోగంతో మరణించడం జరిగింది. చాలా విచారకరం. వారి మృతికి సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబానికి మా పార్టీ తరుపున సానుభూతిని తెలియచేస్తూ, సెలవుతీకొంటున్నాను.

9.10 ఉ.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ గౌరవ శాసనసభలో సభ్యులుగా ఉంటూ డిసెంబరు 16 వ తేదీన మృతి చెందినటువంటి శాసనసభ్యులు నారపసెట్టి శ్రీరాములుగారి మృతిపట్ల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూన్నాను. దర్శి నియోజకవర్గంనుంచి శ్రీ నారపసెట్టి శ్రీరాములుగారు రెండుసార్లు శాసనసభకు ఎన్నికైనారు. ఒక సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి దాదాపు 20 సంవత్సరాలు దర్శి పట్టణంలో మున్సిఫ్‌గా ప్రజాభిమానాన్ని పొందినటువంటివారు. 4 సంవత్సరాలు భూమి తనఖా బ్యాంకు అధ్యక్షునిగా వారు చేసినటువంటి సేవలు ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు చెబుతూ ఉంటారు. నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో దర్శి అసెంబ్లీ నియోజకవర్గంకూడా వస్తుంది. కాబట్టి, వారు నాకు బాగా తెలియడమే కాకుండా వారు ఎంతో మృదుభాషి, స్నేహశీలి, ఎంతో నిదానంగా ఉండేటటువంటి వారు. 1994 తరువాత ఒకప్రక్క మధుమేహం, లీవర్ జబ్బు, గుండెజబ్బు వీటితోనే ఎక్కువగా తిరగలేకపోయేవారు. అయినప్పటికి కూడా వారు ప్రజా సమస్యలను, మంత్రులవద్దకు, వ్యవస్థల వద్దకు వెళ్ళి చెప్పి పనులు చేయించారు. డిసెంబరు 16వ తేదీకి ముందు ఒక రోజు శాసనసభకు వచ్చి అనారోగ్యంతో మెడిసిటీ ఆసుపత్రిలో అడ్మిట్ అయి రెండు రోజులలోపలే మృతి చెందడం జరిగింది. దర్శి ప్రాంత ప్రజలకు తీరనిలోటే కాకుండా తెలుగుదేశం పార్టీకి కూడా తీరని లోటని నేను మనవిచేస్తున్నాను. వారిపట్ల గుర్తింపుగా ఇటీవల జరిగినటువంటి ఉపఎన్నికల్లో వారి కుమారునికి ఆ స్థానాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు కూడా గౌరవ భావంతోటి మంచి మెజారిటీతోటి గెలిపించారు. వారి కుమారుడు

పాపారావు శాసనసభ్యుడిగా తమవద్ద నిన్న ప్రమాణ స్వీకారం చేశారు. వారు, తండ్రి అడుగుజాడల్లో వారి ఆదర్శాలను తీసుకొని పనిచేస్తారని భావిస్తున్నాను. వారి మృతిపట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేసుకొంటూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, వారు రాజకీయాల్లోకి రాకముందు మున్సిఫ్‌గా పనిచేశారు. వారు మొట్టమొదటి రాజకీయ జీవితం తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంతోనే ప్రారంభించారు. గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసిన తరువాత దానిని సమర్థిస్తూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వాన్ని తీసుకొన్నారు. 1985లో జరిగిన ఎన్నికల్లో దర్శి నియోజకవర్గంనుంచి శాసన సభకు ఎన్నికైనారు. తాను చెప్పదలచుకొన్న అంశాన్ని సౌమ్యంగా, నిదానంగా, సున్నితంగా ప్రజానీకానికి అర్థం అయ్యే రీతిలో చెప్పి ప్రజల మన్నలను పొందిన నిరాడంబరుడు ఆయన. లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తి. ఈ కుటుంబానికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండడంవల్ల ఇటీవల జరిగినటువంటి ఎన్నికల్లో శ్రీరాములుగారి గౌరవంపట్ల ఆయన కుమారుడు శ్రీ పాపారావును తెగుదేశంపార్టీ ప్రతినిధిగా శాసనసభకు పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. 1985కి పూర్వం భూమి తనఖా బ్యాంకు అధ్యక్షునిగా పనిచేసి అక్కడ రైతుల ప్రయోజనాలను కాపాడుతూ చేసిన కృషి మరువలేనిది. ఆయన ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చినాకూడా వ్యక్తిగత సమస్యలు కాకుండా నియోజకవర్గం అభివృద్ధికొరకు అహర్నిశలు శ్రమపడిన వ్యక్తి. ఇవాళ ఆయన అకాలమరణానికి నేను సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ప్రత్యేకించి ఆయన కుటుంబ సభ్యులకు, ఆయన ఆశయాలు కొనసగించడానికి అవసరమైన మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని ఇవ్వవలసిందని నేను భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీరాములుగారి మరణం మా జిల్లాకు, ముఖ్యంగా దర్శి ప్రాంతానికి తీవ్రమైన లోటు. చాలా తక్కువగా మాట్లాడి, పనుల విషయంలో పట్టుదలగల మనిషి. ఆయన షుగర్ బాధతోనో, హృద్రోగం బాధతోనో ఆకస్మికంగా మరణించారు. ఇది చాలా దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా ఒకమాట చెప్పక తప్పదు. ఉపఎన్నికల్లో చాలామంది మంత్రులు, శాసనసభ్యులు పాల్గొన్నారు, చాలా సంతోషమైన విషయం. ముఖ్యమంత్రితోసహా వారు చేసినటువంటి వాగ్దానాలు నెరవేర్చినప్పుడే వారి ఆత్మకు శాంతి కల్గుతుందని నేను భావిస్తున్నాను. చాలా వెనుకబడిన నియోజకవర్గం, బాగా అభివృద్ధి చెందాలి. ఎన్నికల్లో ఏదైతే చెప్పినారో మీరు ఆ

మాటలు నిలబెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్):- అధ్యక్షా, కీర్తిశేషులు నారప సెట్టి శ్రీరాములుగారు 16.12.96నాడు మరణించారు. చాలా బాధాకరమైన విషయం. ముందుగా వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతునిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తున్నాను. 1933లో దర్శి గ్రామంలో జన్మించి, ఎస్.ఎస్.ఎల్.సి. పాసైనారు. మొట్టమొదట 1955 నుంచి 1960 వరకు సర్వేయర్‌గా పనిచేశారు. 1960 నుండి 1980వరకు గ్రామమున్సిఫ్‌గా పనిచేయడమే కాకుండా ప్రజలయొక్క మన్ననలనుకూడా పొందిన వ్యక్తి. 1981 నుంచి 1984వరకు భూమి తనఖా బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశారు. నేను మార్కాపురం భూమి తనఖా బ్యాంకు ప్రెసిడెంటుగా ఉండి ఇద్దరం కూడా బ్యాంకు యొక్క పరిధిలో ప్రజలకు, రైతులకు ఎంతో సేవచేయడం జరిగింది. ప్రజలకుఅందిన సేవచేసి మంచి పేరుప్రతిష్టలు పొందిన వ్యక్తి శ్రీరాములుగారు. 1985 నుంచి 1989వరకు దర్శి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1991 నుంచి 1994వరకు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ట్రెజరర్‌గా పనిచేశారు. 1994లో తిరిగి ఎం.ఎల్.ఏ.గా ఎన్నికై అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలయొక్క మన్ననలను పొందిన వ్యక్తి. ఎక్కువగా మాట్లాడకుండా తక్కువ మాట్లాడి ఎక్కువ పనులుచేసి ప్రజలయొక్క హృదయాలను చూరగొన్న వ్యక్తి. అలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమైన విషయం. వారి కుమారుడు పాపారావు మొన్న ఎన్నికల్లో ప్రజలయొక్క మన్ననలను పొంది ఎం.ఎల్.ఏ.గా ఎన్నికయ్యారు. అభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీరాములుగారి అడుగుజాడల్లో వారి కుమారుడు పాపారావు రాణిస్తూ అలాంటి మంచి పనులు చేసిన వ్యక్తిగా పేరుపొందాలని కోరుతున్నాను. శ్రీరాములుగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతిడిని ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారాలు. జైహింద్.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు):- అధ్యక్షా, ఇది వూహించని రీతిలో జరిగింది. డిసెంబరులో వారు శాసనసభకు వచ్చి ఆసుపత్రికి వెళ్ళబోయే కొన్ని గంటల ముందువారితో సంప్రదించడం జరిగింది. సృష్టిలో ఎవరైనా కూడా పుట్టిన ప్రతి ఒక్కరు గిట్టకమానరు. శ్రీరాములుగారు చాలా మితభాషి, మంచి హృదయం కలిగినటువంటి వ్యక్తి. చాలా పెద్ద నియోజకవర్గం అయిన ప్పటికి నియోజకవర్గంలో ప్రజలు మరచిపోలేనటువంటి రీతిలో కార్యక్రమాలు ఎన్నో చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ఆయన కుమారుడు పాపారావుగారిని

అక్కడ ప్రజానీకం ఎన్నికచేసి శాసనసభకు పంపించడం జరిగింది. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమేకాకుండా అక్కడ ఉన్నటువంటి బడుగువర్గాల యొక్క మనస్సులలో స్థిరస్థాయిగా ఉన్నటువంటి మనిషి.

9.20 ఉ. వారు సాధారణ కుటుంబంలో పుట్టి ఆ ప్రాంతాన్నంతా కూడా అభివృద్ధి చేయడమేకాకుండా ఎంతో సన్నిహితంగా ప్రజలతో మసలుకొని అక్కడ ఉన్నటువంటి బడుగువర్గాల అందరి మనసులలో కూడా చిరస్థాయిగా ఉన్నటువంటి మనిషి. అటువుంటి వారు మా జిల్లాలోనేకాకుండా ఈ శాసనసభలో కూడా లేకపోవడం అనేది చాలా విచారపడవలసిన విషయం. సమయస్ఫూర్తిగా మాట్లాడే వ్యక్తిగా, చాలా మంచిమనిషిగా, స్నేహశీలిగా మా మనసులలో వారిపట్ల మంచిఅభిప్రాయం ఉంది. అటువంటి వారు మా జిల్లాకు లేకపోవడమన్నది చాలా విచారించదగ్గ విషయమని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయవలెనని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, శ్రీరాములుగారి మృతిపట్ల దర్శి నియోజవర్గానికి ఏర్పడినలోటు తీర్చలేనటువంటిది. 1985లో ఆయన మాతోటే శాసనసభ్యుడిగా ఎన్నికైనాడు. తరువాత డిసెంబరు, 1994లో జరిగినటువంటి ఎన్నికలలో విజయం సాధించిన తరువాత గుండెపోటు రావడం, ఆయనకు చికిత్స జరగడం, తిరిగి మొన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశాలలో 10వ తేదీ హాజరైన తరువాత హఠాత్తుగా ఆయనకు కిడ్నీ ఫెయిల్యూర్ కావడం, హార్ట్ ప్రాబ్లం రావడం జరిగింది. మేము వారి దగ్గరనే ఉన్నాం. వారు దాదాపు 5 రోజులు మృత్యువుతో పోరాడటం, తిరిగి రికవర్ అవుతున్నాడు అనుకుంటున్న సందర్భంలో మరణంచెందటం వ్యక్తిగతంగా నాకు చాలా లోటు. అంతేకాకుండా, దర్శి నియోజవర్గానికే కాకుండా ఈ అసెంబ్లీలో వారులేని లోటు తీర్చలేనటువంటిది. మృదుస్వభావి, నిజాన్ని నిర్భయంగా మరియు నిర్మొహమాటంగా చెప్పగలిగే వ్యక్తి శ్రీరాములుగారు. నిరాడంబరమైనటువంటి వ్యక్తి శ్రీరాములుగారి మరణం మన ఆంధ్రప్రదేశ్ శాసనసభకే లోటని నేను మనవిచేస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Sri K.R. Suresh Reddy (Balkonda):- Speaker Sir, on behalf of the Congress Party, we whole-heartedly support the condolence motion moved by the Hon'ble Minister for Finance and Legislative Affairs on behalf of the Hon'ble Chief Minister. Sir, with the demise of Sri N. Sriramulu,

M.L.A., this august House has lost an elderly person. My acquaintance with Sri N. Sriramulu was though limited, I did have an occasion of interacting with him on a couple of occasions. We used to meet in a very unusual places. After the Question Hour, normally we used to meet in the Canteen and invariably, we used to find nothing except gossiping and exchanging of some pleasant views.

Sir, further, with the demise of Sri N. Sriramulu, this august House, more so, the ruling party, I feel, has lost an elderly man, whose advice would have been very valuable to them in the coming years.

Sir, the statistics of Darshi Constituency represented by Sri N. Sriramulu, clearly shows that it is one of the neglected areas. Therefore, as promised by the Hon'ble Chief Minister and as a fitting tribute to the departed leader, it would be appropriate, if the promises made during the election period are fulfilled.

Sir, I also take this opportunity of conveying my sympathies to the bereaved family. Thank you, Sir.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీరాములు గారి మరణంపట్ల తీవ్ర సంతాపాన్ని తెలియచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. వారు గతంలో రెండుసార్లు ఎన్నికైనపుడు వారితో నాకు సాన్నిహిత్యం ఏర్పడింది. వారు నిరాడంబరంతో ప్రజలకు చేరువై సేవచేశారు. అటువంటి అనుభవజ్ఞులు మన మధ్యలో లేకపోయినా కూడా ఏ నియోజకవర్గానికి ఆయన సేవచేశారో, వారి సేవలను గుర్తించి ఆ నియోజకవర్గంనుంచి వారియొక్క కుమారుడిని ఇక్కడకు పంపించడం జరిగింది. వారి కుటుంబసభ్యులకు నా సంతాపాన్ని తెలియచేస్తూ, స్వర్గస్థులైన వారి ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి(కల్వకుర్తి):- అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సౌమ్యుడు, సహృదయులు, నిరాడంబరులైన దర్శి శాసనసభ్యులు శ్రీ ఎన్. శ్రీరాములుగారి మృతివార్త విని నేను చాలా బాధపడ్డాను. శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాతే వారితో వ్యక్తిగతంగా నాకు పరిచయం ఏర్పడింది. ఎర్రమంజిల్ కాలనీనుంచి బస్సులో ఇక్కడికి ఇద్దరం కలసి వచ్చి, కలసివెళ్ళే వాళ్ళము. వయసులో నాకంటే పెద్దవారై ఎంతో ప్రేమతో, గౌరవంతో అంతకుమించి ఆప్యాయతతో పలకరించేవారు, మాట్లాడేవారు. మొహమాటంలేకుండా నేను చిన్నవాడిననుకోకుండా వారే ముందుగా పలకరించి నమస్కారం చేసేవారు. అటువంటి గొప్ప మానవతాహృదయంగలవారి మరణంపట్ల తీవ్ర

సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య (బందరు):- అధ్యక్షా, శ్రీరాములుగారు 16-12-96న చనిపోవటం జరిగింది. వారితో నాకు రెండవ పర్యాయం ఆయన శాసనసభ్యుడిగా ఎన్నికైన దగ్గరనుంచి సన్నిహిత సంబంధాలు వున్నాయి. ముఖ్యంగా హౌస్ కమిటీ ఆన్ ప్రాన్ కల్చర్‌లో ఆయన నాతోపాటు సభ్యులుగా వున్నారు. మేము అనేక పర్యాయాలు సమావేశాలు జరుపుకున్నాము. ముఖ్యంగా ప్రకాశంజిల్లాలో ఈ ప్రాన్ కల్చర్‌వల్ల ఉత్పన్నమైన అనేక సమస్యలను పరిష్కారం చేయడంలో వారు చాలా విలువైన సలహాలను ఇచ్చినారు. అంతేకాకుండా ఆయన అనారోగ్యంగా ఉన్నప్పటికీకూడా ఆయన పలుప్రాంతాలలో కమిటీలో మాతోపాటు పర్యటించి అక్కడున్నటువంటి ఈ కల్చర్ డెవలప్‌మెంట్‌కి సంబంధించిన సమస్యల్ని అర్థం చేసుకుని కమిటీ రిపోర్ట్‌ని తయారుచేయడంలో ఎన్నో సూచనలు ఇచ్చినటువంటి వారు మరణించడం ప్రకాశంజిల్లాకేకాకుండా శాసనసభకు కూడా తీరనిలోటనేది స్పష్టం. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

9.30 ఉ.

శ్రీ డి. ఆంజనేయులు (కొండెపి):- అధ్యక్షా, శ్రీరాములుగారు డిసెంబర్, 16, 1996న మరణించారు. ఆయన మా జిల్లాలో మంచి వ్యక్తిగా అందరి మన్ననలను పొందిన వ్యక్తి. వారు ఆకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యంగా వారి కుమారునికి టికెట్ ఇచ్చి, వారి గెలుపుకు కారణమైనందుకు ముఖ్యమంత్రిగారికి వారి కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారులేని లోటును తీర్చినందుకు మరీమరీ అభినందనలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీరాములుగారు కుటుంబానికి మా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. ప్రకాశం జిల్లా ప్రశాంతంగా ఉండే జిల్లా. ఈ జిల్లాలో అటువంటి వ్యక్తి ప్రశాంతతను నెలకొల్పడంలో కానీ, సహృదయంతో, సౌమ్యభావంతో ఇతరులను ఏనాడూ ఇబ్బంది పెట్టకుండా, అందిరితో స్నేహభావంతో మెలిగిన వ్యక్తి. వారు చనిపోతే బై ఎలక్షన్స్‌లో టి.డి.పి. కాంగ్రెస్‌ల మధ్య తీవ్ర పోటీలో, వారి సేవలకు అతని కుమారుడు ఎన్నిక అయినట్లు సభ్యులు భావిస్తున్నారు. ప్రజలు

కూడా అదే రకంగా ఆదరించారని గుర్తించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం పార్టీకే కాకుండా, ప్రకాశం జిల్లాలోని అన్ని వర్గాలవారు అతను లేనందుకు బాధపడుతున్నారు. వారి మరణం నిజంగా లోటుగా భావించే పరిస్థితి ఏర్పడింది. స్వర్గంలో వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యసాహసాలు ఇవ్వాలని ప్రగాఢంగా కోరుకుంటున్నాను. వారి మరణంపట్ల సానుభూతిని, సంతాపాన్ని మా పార్టీ తరపున తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీ రాములుగారి మరణంపట్ల ఈ సభ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేస్తోంది. శ్రీ రాములుగారు 1985 మరియు 1994 సంవత్సరాలలో జరిగిన సాధారణ ఎన్నికలలో దర్శి నియోజకవర్గంనుంచి శాసన సభ్యుడిగా ఎన్నిక అయినారు. దర్శి మునసబుగా దాదాపు 20 సంవత్సరాలు పని చేశారు. 1982లో భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడిగా ఉన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారు. వారు 16వ తేదీ, డిసెంబరు, 1996న గుండెపోటుతో మరణించారు. వారి వయస్సు 65 సంవత్సరాలు. వారి మరణంపట్ల రెండు నిమిషాలు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది.)

మిస్టర్ స్పీకర్:- సభను రేపు ఉదయం గం. 9.00 వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి బుధవారం, 12-2-1997 ఉదయం 9.00 గంటలకు సమావేశమగుటకుగాను ఉదయం గం. 9-32 నిముషములకు వాయిదాపడినది)